# Aadhar Friendly - Child wise DCF పూరించుటకు సూచనలు

## I. సాధారణ సూచనలు:

1. **ఈ పత్రాన్ని ప్రధానోపాధ్యాయుడే పూరించాలి.** ప్రతి పత్రము పైన DISE School Code, పాఠశాల పేరు, పత్రము నంబరు రాయాలి.
2. పత్రమును పూరించునప్పుడు విద్యార్థుల అడ్మిషన్ రిజిష్టరు, హాజరు రిజిష్టరు దగ్గర ఉంచుకొని వాటి ఆధారంగా పూరించాలి.
3. గత సంవత్సర విద్యార్థుల హాజరు పట్టికలు కూడ దగ్గర ఉంచుకోవాలి
4. పాఠశాలలో 60 మంది కంటే ఎక్కువ విద్యార్థులు నమోదై ఉంటే DCF పత్రాన్ని తరగతి వారిగా విడివిడిగా పూరించాలి.
5. పత్రములు అన్ని పూరించిన తర్వాత ప్రతి విద్యార్థికి వరుస సంఖ్యను కేటాయించాలి. దీని ద్వారా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక నంబరు కేటాయించినట్లవుతుంది. మరియు పాఠశాలలలో మొత్తం విద్యార్థులు సంఖ్య, తెలుస్తుంది అదే విధంగా Validation Mechanismకు ఉపయోగపడుతుంది.
6. పూరించిన పత్రాల మీద ప్రధానోపాధ్యాయుడు మరియు SMC ఛైర్మన్ సంతకము చేయాలి. పత్రాన్ని ప్రధానోపాధ్యాయుడు కాకుండా వేరే ఉపాధ్యాయుడు పూరించినట్లైతే, ప్రధానోపాధ్యాయునితో పాటు పత్రాన్ని పూరించిన ఉపాధ్యాయుడు కూడా సంతకము చేయాలి.
7. క్రమ సంఖ్య 24 నుండి 35 వరకు గల అంశాలను Government మరియు **Aided** పాఠశాలల వారు మాత్రమే పూరించాలి.

## II. ప్రత్యేక సూచనలు:

ఈ **Format** లో 1 నుండి 35 అంశాలు కలవు. ప్రతి అంశము పూరించుటకు కావలసిన వివరణ ఇవ్వబడినది. ప్రతి అంశం యొక్క వివరణ చదివి అవగాహన చేసుకొన్న తర్వాతనే **Format**ను పూరించాలి.

1. ***Sl. No.***
   విద్యార్థి వరుస నెంబరును రాయాలి. పాఠశాలలో అతి చిన్న తరగతి నుండి మొదలు పెట్టి, అతి పెద్ద తరగతి వరకు గల విద్యార్థులందరికి వరుసగా నెంబర్లు కేటాయించాలి. చివరి విద్యార్థి నెంబరు ఆ పాఠశాల ఎన్‌రోల్‌మెంట్‌కు సమానం కావాలి.

2. ***Aadhar UID Number:***
   ఈ Column లో 12 అంకెలు గల Aadhar UID Number ను రాయాలి. ఏ విద్యార్థికైనా Aadhar UID Number లేక పోతే Column ను ఖాళీగా వదిలివేయాలి.

3. ***Surname***
   విద్యార్థి యొక్క ఇంటి పేరును పూర్తిగా వ్రాయాలి.

4. ***Name of the pupil:***
   పాఠశాల అడ్మిషన్ రిజిష్టరు ఆధారంగా విద్యార్థి పూర్తి పేరు రాయాలి. ఒక వేళ విద్యార్థికి ఆధార్ కార్డు ఇచ్చి ఉంటే దాని ప్రకారం విద్యార్థి పూర్తి పేరు తప్పులు లేకుండా వ్రాయాలి.

5. ***Date of Birth (DD/MM/YY):***
   విద్యార్థి యొక్క పుట్టిన తేదిని పాఠశాల రికార్డుల ఆధారంగా నమోదు చేయాలి. పుట్టిన తేది నమోదు చేయునప్పుడు (DD/MM/YY) (తేది/నెల/సంవత్సరము) రాయాలి. ఉదా: 16వ జూన్ 1999వ స ంవత్సరం పుట్టిన తేది అయితే ఈ విధంగా రాయాలి 16/06/99

6. ***Gender:***
   బాలురు అయితే కోడ్-1, బాలిక అయితే కోడ్-2 రాయాలి.

7. ***Caste:***

అడ్మిషన్ రిజిష్టర్ ఆధారంగా విద్యార్థుల సామాజిక వర్గాన్ని, General అయితే కోడ్-1, SC-2, ST-3, OBC-4 రాయాలి.

8. ***Mother tongue***

విద్యార్థి మాతృభాషకు సంబంధించిన కోడ్‌ను రాయాలి.

9. ***Religion:***

అడ్మిషన్ రిజిష్టర్ ప్రకారం విద్యార్థుల మతం Hindu అయితే కోడ్-1, ముస్లీం-2 క్రిష్టియన్-3, సిక్కు-4, బుద్దులు-5, జైనులు-6, ఇతరులు-7 రాయాలి.

10. ***Disability:***

పాఠశాల అడ్మిషన్ రిజిష్టర్ఆధారంగా Disability కి సంబంధించిన కోడ్ రాయాలి.

11. ***Studying in Class:***

విద్యార్థి ప్రస్తుత విద్యాసంవత్సరము చదువుచున్న తరగతిని హజరు పట్టిక ఆధారంగా రాయాలి. విద్యార్థి Preprimary అయిన '0' గా రాయాలి.

12. ***Class Studied previous year:***

విద్యార్థి గత సంవత్సరము పాఠశాలలో ఏ తరగతిలో చదివితే ఆ తరగతిని హాజరు పట్టిక ఆధారంగా రాయాలి. ఉదా: 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10 వేరే పాఠశాల నుండి వచ్చినట్లైతే అడ్మిషన్రిజిష్టర్ఆధారంగా ఆ విద్యార్థి తరగతిని రాయాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో విద్యార్థి అదే తరగతి చదువుతున్నట్లైతే అదే తరగతిని రాయాలి. Preprimary అయిన 'o' గా రాయాలి. పై వేవి కానట్లైతే కోడ్: 99 రాయాలి.

13. ***If studying in class-I give status of previous year:***

విద్యార్థి 1వ తరగతి చదువుచున్నట్లైతే గత సంవత్సరము వివరములను అడ్మిషన్ రిజిష్టర్ ఆధారంగా గాని లేదా తల్లి దండ్రుల నుండి సేకరించిన వివరాల ఆధారంగా రాయాలి. దీనికి సంబంధించి ఈ క్రింది 4 అంశాములలో ఏదో ఒకటి అయి ఉండవచ్చును.

1. అదే పాఠశాలలో 1వ తరగతిగానీ లేదా Pre primary చదివి ఉండవచ్చు.

2. విద్యార్థి ఇతర పాఠశాలలో 1వ తరగతి గానీ లేదా Pre primary చదివి ఉండవచ్చు.
3. ECCE/ Anganwadi కేంద్రములలో చదివి ఉండవచ్చు.
4. పైవి ఏవి కావు.

***14. No.of days child attended school in previous year:***

హాజరు పట్టిక ఆధారంగా విద్యార్థి గత విద్యా సంవత్సరంలో పాఠశాలకు హాజరైన దినములు నమోదు చేయాలి. ఇతర పాఠశాలల నుండి, ఈ పాఠశాలలో ఈ సంవత్సరం చేరిన వారి వివరములు, బదిలీ సర్టిఫికెట్ల ఆధారంగా నమోదు చేయాలి. RTE ప్రకారం నేరుగా ఈ సంవత్సరం పాఠశాలలలో చేరిన వారికి గత సంవత్సరం హాజరైన దినములు తెలియవు కావున వారికి '0' గా రాయాలి.

***15. Medium of instruction:***

పాఠశాల హాజరు పట్టిక/ అడ్మిషన్ రిజిష్టర్ ఆధారంగా మీడియం కోడ్ రాయాలి. ఒకే మీడియం అయిన విద్యార్థిలందరికి అదే మీడియం రాయాలి.

***16. Class in which admitted:***

పాఠశాలలలో చేరిన తరగతిని రాయాలి.

***17. Date of Admission:***

పాఠశాల అడ్మిషన్ రిజిష్టర్ ఆధారంగా విద్యార్థుల అడ్మిషన్ (ప్రవేశ) తేదిని రాయాలి ప్రవేశ తేదిని (DD/MM/YY) (Date/Month/Year) eg: ఒక విద్యార్థి 10 ఆగష్టు 2005వ సంవత్సరంలో పాఠశాలలో చేరితే ఆ విద్యార్థి అడ్మిషన్ తేదిని 10/08/05 అని రాయాలి.

***18. Admission Number:***

అడ్మిషన్ రిజిష్టర్‌లో విద్యార్థికి కెటాయించబడిన అడ్మిషన్ నెంబర్‌ను రాయాలి.

***19. Father/ Guardian name:***

పాఠశాల అడ్మిషన్ రిజిష్టరులో ఉన్న విధంగా విద్యార్థి తండ్రి పూర్తి పేరు రాయాలి. ఒక వేళ విద్యార్థి అనాధ ఆశ్రమంలో ఉంటే సంరక్షకుని పేరు రాయాలి.

*20.* ***Mother name:***

పాఠశాల అడ్మిషన్ రిజిష్టరులో ఉన్న విధంగా విద్యార్థి తల్లి పూర్తి పేరు రాయాలి ఒక వేళ విద్యార్థి అనాధ అశ్రమంలో ఉంటే సంరక్షకురాలి పేరు రాయాలి.

*21.* ***Habitation name:***

గ్రామీణ ప్రాంత ం నుండి వచ్చే విద్యార్థులకు వారు నివసించే హబిటెషన్ పేరు రాయాలి. పట్టణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు వారు నివసించే వీధి/ వార్డు పేరు రాయాలి.

*22.* ***Whether belong to BPL:***

RTE నిబంధనల లో చూపబడిన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు (i.e, B.C, Minority 60 వేల లోపు సంవత్సర ఆదాయం గల OC లకు అవును అయితే కోడ్-1, లేనిచో కోడ్-2 రాయాలి.

*23.* ***Disadvantaged group:***

RTE నిబంధనల లో చూపబడిన Disadvantaged groups విద్యార్థులు i.e, S.C, S.T, Orphans, Migrant, Street Children, CwSN మరియు HIV affected/ Infected కు చెందిన వారైతే Yes కోడ్-1, లేనట్లయితే కోడ్-2, సంబంధం లేనిచో NA కోడ్-0 రాయాలి.

*24.* ***Whether the child is getting Free Education in Private Un Aided Schools as per RTE Act:***

RTE Act ప్రకారం Private Un Aided పాఠశాలలో విద్యార్థులు 25 శాతం క్రింద ఉచిత విద్యను పొందుతున్నట్లైతే కోడ్-1, లేనట్లైతే కోడ్-2 గా రాయాలి.

*25.* ***Facilities provided to CwSN:***

CwSN విద్యార్థులకు ఏ వైనా ఉపకరణాలు ఇచ్చినట్లైతే సంబందిత ఉపకరణం కోడ్‌ను రాయాలి. రెండు లేదా అంతకన్నా ఎక్కువ ఉపకరణాలు అందజేస్తే వాటిలో ముఖ్య మైన ఒక ఉపకరణానికి సంబంధించిన కోడ్ నంబర్‌ను మాత్రమే రాయాలి.

**26. *Complete set of free text books:***

విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను ఇచ్చినట్లైతే కోడ్-1, లేనట్లైతే కోడ్-2 గా రాయాలి. Not applicable అయితే కోడ్ '0' గా రాయాలి.

**27. *No.of uniform sets provided:***

గత సంవత్సరం విద్యార్థులకు 1 జత యూనిఫాం ఇచ్చినట్లైతే కోడ్-1, 2 జతల యూనిఫాం ఇచ్చినట్లైతే కోడ్-2 గాను, అసలు ఇవ్వనట్లైతే కోడ్ '0' గా రాయాలి. Not applicable అయితే కోడ్ '99' గా రాయాలి.

**28. *Free Transport Facility:***

నిబంధనల ప్రకారం విద్యార్థులకు Transport Facility కల్పించినచో కోడ్-1 గాను, కల్పించబడనిచో కోడ్-2, అవసరము లేని విద్యార్థులకు కోడ్ '0' గా రాయాలి.

**29. *Free Escort Facilities:***

విద్యార్థులకు నిబంధనల ప్రకారం Free Escort Facility కల్పించినచో కోడ్-1 గాను, కల్పించబడని వారికి కోడ్-2 గాను, అవసరము లేని విద్యార్థిలకు కోడ్ '0' గా రాయాలి.

**30. *Free Hostel Facilities:***

KGBV విద్యార్థులకు కోడ్-1 గాను, మిగిలిన ప్రభుత్వ హాస్టల్లు/ రెసిడెన్షియల్ పాఠశాలలకు కోడ్-2 గాను, ఇతరులకు కోడ్ - 3 గాను, హాస్టల్ వసతి అవసరము లేని వారికి (Not applicable) అయితే కోడ్ '0' గా రాయాలి.

**31. *Hostel information***

విద్యార్థి ఏ హాస్టల్‌లో వుంటే ఆ సంబంధిత హాస్టల్‌కోడ్‌ను వ్రాయాలి.

**32. *Whether the child attended Special Training:***

గత విద్యా సంవత్సరం విద్యార్థి Special Training Center (Residential) చదివినట్లైతే కోడ్-1 గాను, Special Training Center (Non-Residential) అయితే కోడ్-2 గాను, Not applicable అయితే కోడ్ '0' గా రాయాలి.

33. ***Whether the child is homeless:***

ఇల్లు లేని తల్లి, దండ్రుల పిల్లలకు కోడ్-1 గాను, తల్లి దండ్రులు/ సంరక్షకులు లేని పిల్లలకు కోడ్-2 గాను, ఈ రెండు వర్తించని వారికి కోడ్ '0' గా రాయాలి.

34. ***Medical checkup***

ఈ విద్యా సంవత్సరంలో వైద్య పరీక్షలు జరిగివుంటే Yes, లేకుంటే No వ్రాయాలి.

35. ***Midday Meal taken or not***

మధ్యాహ్న భోజన వసతిని వినియోగించుకున్నట్లైతే Yes అని, లేకపోతే No అని వ్రాయాలి